**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.16.11.2017.**

# మోటారు సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడే పాత నేరస్తుడు అరెస్ట్

***అతని వద్ద నుండి సుమారు రూ. 1 లక్షల 9 వేలు విలువైన 5-మోటారు సైకిళ్ళ స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసువారు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడం పాత నేరస్తులు, జైలునుండి విడుదల అయిన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.16.11.2017న విజయవాడ సి.సి.యస్ పోలీసులకు అందిన సమాచారం మేరకు లారీ క్లీనర్గా పనిచేస్తున్న కృష్ణాజిల్లా, ఎ.కొండూరు మండలం, పాతరేపూడి గ్రామానికి చెందిన కొప్పుల వెంకటేశ్వరరావు అలియాస్ కాటుకా అలియాస్ నల్లోడు (25) అనే పాత నేరస్తుడిని విజయవాడ ఆటోనగర్ 100 ఫీట్ రోడ్డు మురళీ నగర్లో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అదుపులోనికి తీసుకొని విచారించడం జరిగింది.

ఈ క్రమంలో పై నిందితుడు గుంటూరు, కృష్ణాజిల్లాలోని వివిద పోలీస్స్టేషన్ పరిధిలో బైకు దొంగతనం నేరాలకు పాల్పడి జైలుకు వెళ్ళి బెయిలుపై బయటకు వచ్చి తన పాత ప్రవృత్తిని మానక మరలా విజయవాడ పరిసర ప్రాంతాలలో తిరుగుతూ పటమట పోలీస్స్టేషన్ పరిధిలో-2, అజిత్సింగ్నగర్ పోలీస్స్టేషన్ పరిధిలో-1, భవానీపురం పోలీస్స్టేషన్ పరిధిలో-1 వన్టౌన్ పోలీస్స్టేషన్ పరిధిలో-1 మొత్తం-5 బైకు దొంగతనం నేరాలు చేశాడు. నిందితుడు విజయవాడలో వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ పార్కింగ్ చేసిన మోటారు సైకిళ్ళను మారుతాళాలు ఉపయోగించడం ద్వారా దొంగతనాలకు పాల్పడటం జరిగింది.

విచారణలో నిందితుడు ది.23.12.2016న మధ్యాహ్నం సమయంలో ఒన్టౌన్ పోలీస్స్టేషన్ పరిధి శివాలయం వీధి, శోభనాద్రి లైనులో ఇంటి ముందు పార్క్ చేసిన స్ప్లెండర్ బైకును, ది.03.02.2017న ఉదయం11.00 గంటల సమయంలో పటమట పోలీస్స్టేషన్ పరిధి పంటకాలవ రోడ్డు, ఆటోనగర్ నందు గల "యంగ్ బాయ్స్" సెలూన్ షాపు ఎదురుగా పార్క్ చేసిన యమహా బైకును, ది19.08.2017న రాత్రి సమయంలో పటమట పరిధిలో తిరుగుతూ రామవరప్పాడు, అంకితా అపార్ట్మెంట్ రోడ్డు, సీతా కృష్ణా నిలయం ఇంటి ముందు పార్క్చేసిన బజాజ్ ఎవేంజర్ బైకును, ది.16.09.2017న రాత్రి సమయంలో అజిత్సింగ్ నగర్ పరిధిలో తిరుగుతూ దేవీనగర్ మొదటి లైనులో ఒక ఇంటి ముందు పార్క్చేసిన ప్యాషన్ప్లస్ బైక్ను, ది.16.08.2017న మధ్యాహ్నం సుమారు 12.00 గంటల సమయంలో భవానీపురం పోలీస్స్టేషన్ పరిధి విధ్యాదరపురం, రామ మందిరం ఈస్ట్వారి వీధిలో ఇంటిముందు పార్క్ చేసిన యునికార్న్ బైకును దొంగిలించినట్లు వెల్లడి అయినది.

ఈ నేపథ్యంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాత నేరస్థులు మరియు అనుమానితుల పైన నిఘా పెట్టగా ఈ క్రమంలో సిసిఎస్ పోలీస్వారికి రాబడిన సమాచారం మేరకు ఆటోనగర్ 100 ఫీట్ రోడ్డు, మురళీ నగర్లో అనుమానంగా తిరుతున్న కొప్పుల వెంకటేశ్వరరావు (25)ను అరెస్టుచేసి అతను దొంగిలించిన మోటారు బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --